APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 249 | ఎడిటర్ : ఎం. రమేష్ | సోమవారం, ఆగస్టు 26, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-



## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన రష్యా వ్యోమగామి సెర్గీ కొరస్కావ్

రష్యా వ్యోమగామి సెర్గీ కోరస్కావ్ నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. హైదరాబాదులోని పవన్ కల్యాణ్ నివాసానికి వచ్చిన సెర్గీ కొరస్కావ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రష్యా వ్యోమగామికి పుష్పగుచ్ఛం అందించిన పవన్ కల్యాణ్, శాలువా కప్పి సత్కరించారు. కాగా, సెర్గీతో పాటు పవన్ ను కలిసిన వారిలో స్పేస్ కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈవో డాక్టర్ కేశన్, సీఓఓ యజ్ఞసాయి, సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో.. హైడ్రా దూకుడు

**చెరువు శిఖంలో కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత**
**అది పట్టాభూమి అంటూ నటుడు నాగార్జున వాదన**
**కోర్టుకు వెళతామని ప్రకటన...ఆక్రమదారుడిని కాదని వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్25(పీపుల్స్ మోటివేషన్): హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. దీంతో పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో తోణ చర్యలు తీసుకున్న హైడ్రా వెంటనే కూల్చివేతలకు ఆదేశం ఇచ్చింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సినీ హీరో నాగార్జున స్పందించారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు చట్టవిరుద్ధంగా చేసిన చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉదయం కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే ఇచ్చిందని తెలియజేశారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని, తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా కూల్చివేశారని మండిపడ్డారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తానే కూల్చివేతను నిర్వహించేవాడినని, తాజా పరిణామాలతో ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో తాము అక్రమాలకు పాల్పడ్డామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నాగార్జున తన బాధను వ్యక్తం చేశారు. మాది పట్టాభూమి అని, ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, ప్రైవేటు స్థలంలోనే భవనం నిర్మించామని చెప్పారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారులు కూల్చివేసిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకున్నారు. హైడ్రా చట్టవిరుద్ధంగా వ్యవహరించిందంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు. ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని నాగార్జున పేర్కొన్నారు.



# విద్యాశాఖను తీసుకోవద్దని నారా లోకేశ్ కు చాలామంది చెప్పారు

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**
**లోకేశ్ విద్యాశాఖను ఓ సవాల్ గా తీసుకున్నారని వెల్లడి**
**రాష్ట్రం చాలా పెద్ద ఇబ్బందుల్లో ఉందన్న రామ్మోహన్ నాయుడు**
**టీచర్లు కాస్త ఓపిక పట్టాలని సూచన**
**జీవో నెం.117 సహా అన్ని సమస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారని స్పష్టీకరణ**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యా శాఖను తీసుకోవద్దని నారా లోకేశ్ కు చాలామంది చెప్పారని, కానీ ఆయన దాన్ని ఓ సవాల్ గా తీసుకుని విద్యాశాఖను చేపట్టారని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. లోకేశ్ విద్యాశాఖను మోజుతో కాకుండా, ఓ చాలెంజ్ గా స్వీకరించారని తెలిపారు. కొత్త ప్రభుత్వం వచ్చింది... ఇంకా సమస్యలపై స్పందించలేదు ఏంటని అనిపించవచ్చని, కానీ రాష్ట్రం చాలా పెద్ద ఇబ్బందుల్లో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని, సచివాలయానికి వచ్చి చూస్తే రాష్ట్రం పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తుందని రామ్మోహన్ నాయుడు అన్నారు. టీచర్లు కొంచెం ఓపిక పట్టాలని, జీవో నెం.117 సహా ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ఉపాధ్యాయులకు అన్ని విధాలా గౌరవం ఇచ్చే నేత చంద్రబాబు అని కొనియాడారు. శ్రీకాకుళం జిల్లాలో ఇవాళ పీఆర్టీయూ యూనియన్ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సందర్భంగా రామ్మోహన్ నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.


## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..





పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

**నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..**

**సంప్ర : 80086 22746**

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మతం ముసుగులో దేవుడు

**ఈ మతంలో లేని ఆనందం వేరే మతంలో ఉందా**
**దేవుడు ఒక్కడే..... ఆఖరి అధ్యాయం భగవంతుడు వద్దకే**
**మతాలను ప్రోత్సహిస్తున్నది ఎవరు!!!**



**పిఠాపురం, ఆగష్టు 25 (పీపుల్స్ మోటివేషన్):-**

మరణానంతరం సకల చరాచర జగత్తుకు సృష్టి, స్థితి, లయ కర్త అయిన సర్వేశ్వరుడిని చేరే మార్గాలుగా ప్రచారంచేస్తూ, మానవులను మంచి మార్గంలో నడిపించుటకు తార్కిక ఆలోచనాపరులు సృష్టించిన విధానాలు అని ఒక భావన. అటువంటివి ఈనాడు ఒక మతంలో పుట్టి వేరే మతంలోకి వెళ్లడం అనేది ఎంత అరాచకం!!! వీటిని ప్రోత్సహిస్తున్నది ఎవరు!! నువ్వు హిందువుగా పుట్టావు హిందువుగానే పో ఏ మతమైనా మతానికి విలువలు ఉన్నాయి ఏ మతంలో పుట్టిన ఆ మతంలో నండే పోవాలి తప్ప అంతేగాని వేరే మతం లోకి వెళ్ళరాదు అని ప్రతి శాస్త్రంలో ఈ కథనం ఉంది!! వాటిని ఈనాడు కొంతమంది ప్రక్క త్రోవ పట్టిస్తున్నారు. ఈ మతంలో లేని ఆనందం వేరే మతంలో ఉందా!!! సాంప్రదాయాలకు విలువ లేకుండా చేస్తున్నారు! దేవుడు ఒక్కడే హిందువైనా ముస్లిం క్రీస్తు బౌద్ధమతం ఇస్లాం ఏ మతమైనా ఆఖరి అధ్యాయం ఆ భగవంతుడే!! ఈ భూమ్మీద ఎవరు శ్వాసతం కాదు. మనిషి మరణించిన తర్వాత అంత్యక్రియలకు గంట సేపు ఆలస్యం అయితే గ్రామం ప్రజలు తరలించమని గొడవ చేస్తారు. ఎవరైనా ఆలోచిస్తారా నాతో మనతో ఇన్ని సంవత్సరాలు కలిసి మెలిసి బ్రతికాడు ఒక రోజేనా మృతదేహంతో స్నేహం చేస్తారా చేయరు అటువంటి దానికి ఎందుకు ఈ ఆరాటం మత పిచ్చి!!! కొంతమంది బోధకులు ఈ మధ్య కాలంలో మత మార్పిడి ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు అనేది ప్రచారం బాగా ఎక్కువగా ఉంది.

**ఉదాహరణకు:-** మనం విశాఖపట్నం వెళ్లాలి అనుకుంటే కొంతమంది ద్విచక్ర వాహనం , కారు ఆటో లేక లారీ బస్సు ట్రైను ఇలా రకరకాలుగా ఎవరికి నచ్చిన విధంగా వారి యొక్క పరిస్థితులు బట్టి వెళ్తారు మన వెళ్లే గమ్యం ఒకచోటకే కానీ మార్గాలు వేరువేరు గా వెళ్తాం. అలాగే మనం కూడా ఏమైనప్పటికీ ఆఖరి క్షణం దేవుడు వద్దకే ఇటువంటి దానికి ఎందుకు భగవంతుని అడ్డుగా పెట్టుకుని మతమార్పిడి. ఇప్పటికైనా తెలుసుకోండి మత మార్పిడికి ప్రోత్సహించకండి సత్యమేవ జయతే!!!

## ఎమ్మెల్యే తూడి మెగారెడ్డికి ఘన సన్మానం



**గ్రామ యువకులు, తోగుట వీరక్షత్రియ సంఘం సభ్యులు**
**కాంగ్రెస్ నాయకుడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో**

**పెబ్బేరు, ఆగస్టు 25 (పీపుల్స్ మోటివేషన్): -**

పెబ్బేరు మండల పరిధిలో సూగురు గ్రామనికి చెందినయువకులు, కాంగ్రెస్ నాయకుడు నరసింహనాయుడు ఆధ్వర్యంలో,వనపర్తి ఎమ్మెల్యే తుడిమేఘారెడ్డి ని కలిసి సన్మానం చేశారు. తోగుట వీర క్షత్రియ సంఘం నాయకులు అందరం కలిసిసమస్యను, వనపర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తోగుటవీర క్షత్రియ గుడి దగ్గరికి పోవడానికి రోడ్డు చాలా ఇబ్బందిగా ఉందనడంతో తక్షణమే 10 లక్షల రూపాయలు, మంజూరుకు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా సాగర సంగం బిల్డింగుకు, 5లక్షలు అడగగా అవి కూడా మంజూరు చేస్తానన్నారు.గ్రామ యువకులకు, నాయకులకు చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహనాయుడు, సితార వెంకటేశ్వర్లు, రాముడు, బుచ్చిబాబు, ఈశ్వరయ్య, రాజు, సుధాకర్,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు

**- కాసుల కోసం కక్కుత్తి పడుతున్న వైనం...**
**- నంద్యాలలో నిల్వ ఉంచిన చికెన్ అమ్ముతున్న వ్యాపారస్థులు....**
**- చోద్యం చూస్తున్న మున్సిపల్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికార యంత్రాంగం**
**- చర్యలు తీసుకోవాలని సిపిఐ (యంయల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్...**





**నంద్యాల, ఆగష్టు 25 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాలలో మరణించిన కోళ్లు, వ్యాధుల బారినపడిన కోళ్ళను కాసుల కోసం కక్రుత్తి పడుతూ వ్యాపారస్థులు ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం నంద్యాల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చికెన్ సెంటర్ లలో నిల్వ ఉంచిన చికెన్ ను అమ్ముతున్నారని, ఇదేంటని అడిగిన కస్టమర్ల పై తిరిగి మాటల యుద్ధం చేస్తూ ఇక్కడ మేము చెప్పిందే వేదం అంటూ దాడులు చేయడానికి కూడా వెనుకాడడం లేదన్నారు. ఇది ఇలా ఉంటే మాంసం విక్రయాల దుకాణాల పై ఇక్కడ ఎన్నడూ అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదంటూ ప్రజలు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మత్తు వీడి కుళ్ళిన కోళ్ళ మాంసం విక్రయాలు చేస్తున్న వ్యాపారస్థుల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున కార్యాలయాల ఎదుట ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## మహిళలకు ఆర్థిక స్వాతంత్రం కలిపించచడమే లక్ష్యంగా లఖ్ పతి దీదీ పథకం







**లఖ్ పతి దీదీ పథకాన్ని మహిళల సద్వినియోగం చేసుకొని లక్షాధికారులు కావాలి**
**ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, ఆగష్టు 25 (పీపుల్స్ మోటివేషన్):-**

మహిళలకు ఆర్థిక స్వాతంత్రం కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం లఖ్ పతి దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన లఖ్ పతి దీదీ కార్యక్రమంలో పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి , బొగ్గుల దస్తగిరి లతో కలిసి ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లాలోని 826 మంది స్వయం సహాయక సంఘాల లఖ్ పతి దీదీల లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రూ.57.60 కోట్ల మెగా చెక్కును ఎంపీ, ఎమ్మెల్యేలు అందజేశారు.. అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లఖ్ పతి దీదీ పథకాన్ని మహిళలు సరిగ్గా వినియోగించుకుని లక్షాధికారులు కావాలన్నారు.. పొదుపు సంఘాలలో ని మహిళలు అందరూ ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక లబ్ధిని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఇక పొదుపు సంఘాల ద్వారా బ్యాంకుల నుండి రుణాలు పొంది సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ సకాలంలో పొందిన మొత్తాన్ని చెల్లిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని ఎంపీ తెలిపారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య, డీఆర్డీఏ పిడి సలీం బాషా, ఎల్డిఎం రామచంద్రరావు, పొదుపు సంఘాల మహిళలు, సీఆర్పీలు, బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని సంబంధిత అధికారులు





**గతంలో పలు పత్రికలో వార్త వచ్చిన చర్యలు శూన్యం**
**ఇలా కొనసాగితే రోడ్లను సైతం ఆక్రమించుకుంటారు**

**యు కొత్తపల్లి మండలం జూలై 25 పీపుల్స్ మోటివేషన్**

గత వారం రోజులుగా పలు పత్రికలలో ఉప్పాడ వీవర్స్ కాలనీ వద్ద డ్రైనేజీ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని పలు పత్రికలలో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదు అదేవిధంగా మొన్న.ఉప్పాడ గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ డ్రైనేజీ ల పై అక్రమ కట్టడాలు కట్టరాదని కట్టినచో నేరమని డ్రైనేజీలు లేకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు వస్తాయని చెత్తాచెదారం వెళ్లే సౌకర్యం లేక రోగాలు వచ్చే అవకాశం ఉందని అందుచేత కల్వర్టులను నిర్మించరాదని ఎంపీ తెలియజేశారు. దీన్ని బట్టి చూస్తే రాజకీయ నాయకులు గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం పలు సూచనలు చేస్తున్నప్పటికీ అధికారులు వారు చెప్పే మాటలు పెడచెవున పెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మరి దీనిపై ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ డ్రైనేజీ కట్టడాలను నిలుపుదల చేసి కట్టిన వాటిని తొలగించే ప్రయత్నం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురువడంతో నీరు వెళ్లే మార్గం లేక నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దానికి తోడు దుర్వాసన ఒకటి ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా కట్టిన డ్రైనేజీలను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నాటు సారా బట్టిలపై పోలీసుల దాడులు..

### 1800 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం..

**నంద్యాల, ఆగష్టు 25 (పీపుల్స్ మోటివేషన్):-**

రుద్రవరం మండలంలోని హరినగరం సమీపంలోని నల్లమల ప్రాంతంలో పోలీసులు నాటు సారా బట్టిలపై దాడులు నిర్వహించారు. ఆదివారం ఎస్సై యు వి వరప్రసాద్ వివరాల మేరకు హరి నగరం సమీపంలోని నల్లమల ప్రాంతంలో నాటు సార తయారు చేస్తున్నారని సమాచారం అందడంతో సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా నాటు సారా తయారు చేయడానికి 10 డ్రమ్ముల్లో సిద్ధంగా ఉంచిన 1800 లీటర్ల నాటు సారా బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రిక
People's Motivation
సోమవారం | ఆగస్టు | 26 | 2024



# పదునెక్కుతున్న హైడ్రా కోరలు !

హైడ్రాకు అభినందనలు..ఆక్రమణ కూల్చివేతలు అభినందనీయం. హైదరాబాద్ రూపురేఖలు మార్చి, అక్రమంగా చెరువులు ఆక్రమించిన వారిని ఊచలు లెక్కపెట్టేలా చేయాలి. కేవలం ఆక్రమణలు కూల్చడం కాదు...ఆక్రమించిన వారికి జరిమానాలు వేయాలి. ఈ క్రమంలో హైడ్రా కూల్చివేతలపై సర్వత్రా హర్షాతి రేకాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సినిమా హీరోలంటే చట్టానికి అతీతులమని అనుకుంటారు. డబ్బులు, పలుకుబడి ఉండడంతో ఏదైనా చేయొచ్చని భావిస్తుంటారు. అనేకమంది హీరోలు, సినిమా వాళ్లు అలాగే చేస్తూ వస్తున్నారు. డ్రగ్స్ విషయంలో అనేకమందికి సంబంధాలు ఉన్నట్లుగా బయట పడుతూనే ఉంది. కానీ ఇటీవలే ఉక్కుపాదం మోపడంతో మెల్లగా అక్రమాలు బయటపడుతున్నారు. అలాగే భూ ఆక్రమణల విషయంలోనూ గతంలోనే ఆరోపణలు వచ్చినా..గత కెసిఆర్ ప్రభుత్వ కక్కుర్తి కారణంగా అంతా సేఫ్‌గా ఉన్నారు. ఇందులో నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూడా ఉంది. అయితే అప్పట్లో నాగార్జున కెసిఆర్‌ను కలవడంతో ఆ వ్యవహారం అప్పటితో ఆగిపోయింది. ఇదంతా ఎలా జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ తీరుపైనా విమర్శలు వచ్చాయి. ఆ తరవాత నాగార్జుల సైలెంట్ అయ్యారు. కెసిఆర్ హయాంలో అక్రమ కట్టడాల కూల్చివేత అన్నది కేవలం బెదరింపులకే అని తేలిపో యింది. అలాగే రామోజీ ఫిల్మ్ సిటీని వెయ్యి నాగళ్లతో దున్నిస్తానని ఆనాడు కెసిఆర్ సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చాక....రామోజీ నేరుగా సచివాలయానికి వచ్చారు. కెసిఆర్‌ను కలిశారు... వెళ్లారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో అసైన్డ్ భూముల ఆక్రమణలపై కెసిఆర్ ఏనాడూ నోరు మెదపలేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నీ ఆక్రమణలే. రైతులను బెదిరించి భూములు గుంజుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కబ్జాలు అనేకం ఉన్నాయి. అక్రమాలు అనేకం ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక హైడ్రా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలను తొలగించడం, అక్రమ నిర్మాణాలను కూల్చడం వంటివి చేపట్టారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపారు. దీంతో ఒడ్డునపడ్డ చేపల్లా ఆక్రమణదారులు గిలాగిలా కొట్టుకుంటున్నారు. అందుకే రూల్ ఫర్ ఆల్ అంటోంది రేవంత్ సర్కార్. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించమని తేల్చి చెబుతోంది. అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తామని ప్రకటించింది. ఆ మేరకు చర్యలు తీసుకుంటుంది. అక్రమ నిర్మాణాల జాబితాను హైడ్రా అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. మాదాపూర్‌లో ఉన్న ఎన్ కన్వెన్షన్‌లో కొంతభాగం ఆక్రమించిందే. దాంతో ఆ నిర్మాణాలను అధికారులు కూల్చి వేసారు. హీరో నాగార్జున నల్ల ప్రీతమ్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో ఎన్3 ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించారు. మొత్తం 10 ఎకరాల్లో 2015లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. ఇందులో 1.12 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. 2 ఎకరాలు బఫర్ జోన్‌ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఇదే అంశంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దాంతో హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. చెరువు లేదంటే జలాశయంలో పూర్తిస్థాయి నిల్వ సామర్థ్య పరిధిని ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) అంటారు. వర్షాకాలంలో నీటితో నిండితే లేదంటే వరద నీటితో నిండితే ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌ను నిర్మాణ సమయంలో నిర్ధారించారు. వర్షం లేకున్నా ఆ ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టా భూములు ఉన్నా సరే.. నీళ్లు లేని సమయంలో వ్యవసాయం చేసుకోవచ్చు. నీరు ఉంటే ఆ భూములను వదిలేయాల్సి ఉంటుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టొద్దనే కఠిన నిబంధన ఉంది. నది పరీవాహక ప్రాంతంలోకి వరదనీరు సక్రమంగా వస్తూనే.. కలుషితం కాకుండా ఉండాలి. ప్రతి నీటి వనరును, విస్తీర్ణం ఆధారంగా బఫర్‌జోన్‌గా నిర్ధారిస్తారు. 25 హెక్టార్లు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువు,జలాశయాలు బఫర్‌జోన్ నిర్ధారణకు 30 మీటర్లను ప్రామాణికంగా తీసుకుంటారు. జంట జలాశయాల పరిధి చుట్టూ ఎఫ్‌టీఎల్‌ను ఆనుకొని 30 మీటర్లు అంటే వంద ఫీట్లు బఫర్‌జోన్‌గా ఉంది. ఇక్కడ సాగు సంబంధిత కార్యకలాపాలు మాత్రమే చేపట్టాలి. ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు చేపట్టొద్దని నిబంధనల్లో స్పష్టంగా ఉంది. నాగార్జున ఎన్ కన్వెక్షన్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ రెండు ఉన్నాయి. ఆ క్రమంలోనే హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. 1.12 ఎకరాలు, బఫర్ జోన్‌లో 2 రెండు ఎకరాల భూమి ఉంది. మొత్తం 3.12 ఎకరాల భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చి వేయడంతో ఇప్పుడు అంతటా హర్షాతేరకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ చర్యలను సామాన్యులు అభినందిస్తున్నారు. హైదరాబాద్ లో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మిడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. చెరువును ఎవరూ ఆక్రమించకుండా... రెండు ఎకరాలను బఫర్ జోన్‌గా పెడతారు. కానీ.. నిర్వహాకులు ఆ ప్రాంతాన్ని కూడా ఆక్రమించి ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్టు తెలుస్తోంది. చెరువుగట్టుపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ... ఎన్ కన్వెన్షన్ ఏకంగా చెరువలోనే నిర్మించారు. ఈ కన్వెన్షన్ సెంటర్‌లోని డైనింగ్ హాల్ గోడ.. చెరువుకు ఆనుకునే ఉంటుంది. అంటే... చెరువుకు అడ్డుకట్టగా.. ఆ గోడ కట్టారని స్పష్టంగా తెలుస్తోంది. మొత్తంగా హైడ్రా హైదరాబాద్‌ను రక్షించే పనిలో పడింది. ఇలాంటి చర్యలను స్వాగతించాలి. నటుడు నాగార్జున కూడా స్వాగతించి ఉంటే ఆయన గౌనరవం పెరిగేది. కానీ కోర్టుకు వెళతానని ప్రకటించడం సిగ్గుచేటు. ఇలాంటి చర్యలను ఎవరు కూడా సమర్థించరని గుర్తించాలి.

## ఆక్రమణల కూల్చివేత సబబే

**ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై మంత్రి జూపల్లి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్25(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా శనివారం కూల్చివేయడాన్ని మంత్రి జూపల్లి సమర్థించారు. ఆక్రమణలు చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. శనివారం ఉదయం నుంచి ఈ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేసారు. ఎన్ కన్వెన్షన్‌పై గతకొంతకాలంగా పెద్దఎత్తుల్లో ఫిర్యాదులు వస్తుండటంతో చర్యలు చేపట్టారు. అయితే, ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని తెలిపారు. వ్యవస్థలు తమ పని తాము చేస్తాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల తప్పిదాలను భవిష్యత్ తరాలకు ఇవ్వకుండా సరి చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఢిల్లీలో మంత్రి జూపల్లి పర్యటిస్తున్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఈరోజు ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉందని వివరించారు. ఎకో, మెడికల్, టెంపుల్ టూరిజం అనుకూలంగా తెలంగాణ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి కోసం చాలా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. నిధులు కూడా కేటాయించాలని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం టూరిజంలో 9వ స్థానంలో ఉందని అన్నారు. టూరిజంలో ఒకటో ,రెండో స్థానంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## హైడ్రా ఏర్పాటును స్వాగతించాల్సిందే

**జన్వాడ ఫామ్‌హౌజ్ ఇప్పడు కాదని కెటిఆర్ ఎలా అంటారు**
**బతుకమ్మ కుంట ఆక్రమణలపైనా చర్యలు తీసుకోవాలి**
**మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ డిమాండ్**

**హైదరాబాద్,ఆగస్ట్25(పీపుల్స్ మోటివేషన్):**

జన్వాడ ఫామ్ హౌస్‌పై మాజీ ఎంపీ వి. హనుమంత రావు హాట్ కామెంట్స్ చేశారు. హైడ్రాను ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రామంతపూర్ చెరువు, బతుకమ్మ కుంట చెరువు కూడా ఆక్రమణకు గురయ్యాయని ఆరోపణలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో హనుమంత రావు మీడియాతో మాట్లాడుతూ... వాటిపై కూడా చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను కూలగొట్టాలని అన్నారు. ఆ స్థలంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టివ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్ తనదే అని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారని అన్నారు. ఇప్పుడు తన ఫ్రెండ్ దగ్గర లీజుకు తీసుకున్న అంటున్నారని చెప్పారు.ఏదైనా సరే అక్రమంగా నిర్మాణం చేపడితే కూల్చివేయాల్సిందేనని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణల కూల్చివేతకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరతామని హనుమంత రావు వెల్లడించారు. ఈ నెల 27న గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీలు కోదండ రాం ,అమీర్ అలీ ఖాన్‌లకు రవీంద్ర భారతిలో సన్మానం చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబమని మహిళ ఫైనాన్స్ చైర్మన్ శోభారాణి ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ సంస్కార హీనుడని విమర్శలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామని చెప్పారు.పదేళ్లలో ధనిక రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దని చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తే ఓర్చు కోలేకపోతున్నారని విమర్శించారు. అందుకే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని అన్నారు. దాని పర్యవసానమే ఈరోజు మహిళా కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారని అన్నారు. మహిళలకు గౌవరవం దక్కాలంటే అది కాంగ్రెస్‌లోనే దక్కుతుందని చెప్పారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని శోభారాణి కొనియాడారు.

## రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

**హైదరాబాద్ :** రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.

## ఘనంగా భీరలింగేశ్వరస్వామి కుంభోత్సవం





**కర్నూల్/ హొాలుగుంద, ఆగష్టు 25 (పీపుల్స్ మోటివేషన్):-**

హొళగుంద మండల కేంద్రం హొాళగుంద నందు వెలిసిన బీరలింగేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రావణమాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని కురువ సంఘం నాయకులు భీరలింగేశ్వరస్వామి కుంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పెద్దబావి వద్ద గంగి పూజ అనంతరం భక్తులు బీరప్ప డోలులతో,మేళ తాళాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా స్థానిక ఈర్లకట్ట వద్ద వెలసిన భీరలిం గేశ్వరస్వామి అలయానికి తీసుకెళ్లారు.ఆలయంలో ఆకుపూజ,అభిషేకము,నైవేద్య సమర్పణ,మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కార్యక్రమానికి వచ్చిన భక్తులకు,స్థానికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్ కన్వెన్షన్‌పై పలు ఫిర్యాదులు

**మంత్రి కోమటిరెడ్డికి కూడా అందిన ఫిర్యాదులు**
**హైడ్రాకు మంత్రి లేఖ..నిర్ధారణతో కూల్చవేతలు**

**హైదరాబాద్,ఆగస్ట్25(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్ కన్వెన్షన్ సెంటర్ అక్రమమని మంత్రి కోమటిరెడ్డికి పలు ఫిర్యాదులు అందాయి. చెరువు శిఖం ఆక్రమించి కట్టారని ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి వెంకట్ రెడ్డి ఈ నెల 21న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు లేఖ రాశారు. కన్వెన్షన్ ఆక్రమణల వివరాలతోపాటు ఆధారలు, శాటిలైట్ చిత్రాలను అందించారు. మంత్రి లేఖపై విచారణ జరిపిన హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. అయితే మంత్రి ఫిర్యాదు చేసిన మూడు రోజుల్లోనే నిర్మాణాన్ని కూల్చివేయడం గమనార్హం. కాగా, తుమ్మిడికుండ ఎఫ్‌టీఎల్ మొత్తం విస్తీర్ణం 29.6 ఎకరాలు ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 2014లో 2.39 ఎకరాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు. ఆరేండ్లు గడిచేసరికి అంటే 2020 నాటికి 4.69 ఎకరాల్లో అక్రమ కట్టడాల సంఖ్య 32కు చేరింది. అయితే చెరువు బఫర్‌జోన్ మొత్తం 10 ఎకరాల్లో విస్తరించి ఉన్నది. 2014లో 2.05 ఎకరాల బఫర్‌జోన్‌లో 23 అక్రమ కట్టడాల నిర్మాణం జరుగగా, 2020లో 5.02 ఎకరాల బఫర్‌జోన్‌లో 81 అక్రమకట్టడాలు వెలిశాయి. హైటెక్ సిటీ సమీపంలో ఉన్న తుమ్మిడికుంట చెరువులో 3 ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ కట్టారని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. తాజాగా హైడ్రాకు మరోసారి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులు పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. చెరువు ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించి..కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య.. జంబో జేసీబీలతో కన్వెన్షన్‌ను గంటల వ్యవధిలోనే అధికారులు కూల్చివేశారు. కబ్జా చేసిన 3 ఎకరాల 30 గుంటల్లో 2 ఎకరాలు బఫర్ జోన్‌లో ఉంది. మిగిలిన భూమి చెరువు శిఖంలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ కన్వెన్షన్ నిర్మాణం అక్రమమని గత ప్రభుత్వంలోనూ ఫిర్యాదులు అందాయి. అప్పట్లోనే కూల్చివేస్తారని వార్తలు వచ్చాయి. కానీ కొన్ని కారణాలతో అప్పుడు కూల్చివేత జరగలేదు. ఇప్పుడు హైడ్రా రంగంలోకి దిగింది. సినీ హీరో నాగార్జున ఎన్3 రియాల్టీ ఎంటర్‌ప్రైజెస్ కింద ఔ-కన్వెన్షన్ ఏర్పాటు చేశారు. మొత్తం 10 ఎకరాల విస్తీర్ణంలో ఈ నిర్మాణం చేపట్టారు. దాదాపు 2,3 వేల మంది కూర్చునేలా మెయిన్ హాల్, అవుట్‌డోర్ సీటింగ్ నిర్మించారు. ఇందులో సోషల్ ఈవెంట్స్, ప్రీవెడ్డింగ్, వెడ్డింగ్స్ నిర్వహిస్తున్నారు. 2015 ఆగస్ట్ 20 నుంచి ఔ-కన్వెన్షన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి ఎన్ -కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారనే ఆరోపణలు వచ్చాయి.

సోమవారం । ఆగస్టు । 26 । 2024

సినిమా న్యూస్

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



# నిర్మాత అశ్వినీదత్‌కు చిరు కానుక

### అరుదైన శంఖం అందించిన మెగాస్టార్



ప్రముఖ నిర్మాత అశ్వనీదత్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవి విలువైన కానుక అందజేశారు. 'ఇంద్ర' రీ రిలీజ్ ను పురస్కరించుకుని ఆ చిత్రబృందాన్ని శుక్రవారం చిరు కలిశారు. నిర్మాత అశ్వనీదత్, దర్శకుడు బి.గోపాల్, సంగీత దర్శకుడు మణిశర్మ, సినీ రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, చిన్నికృష్ణలను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ఆ సినిమా విశేషాలను నెమరువేసుకున్నారు. ఇందులో భాగంగా అశ్వనీదత్‌కు ఒక అందమైన శంఖాన్ని బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ అశ్వనీదత్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ విజయశంఖాన్ని కానుకగా మీరు ఇచ్చారు. కానీ, ఇంద్రుడై, దేవేంద్రుడై దానిని పూరించింది మాత్రం ముమ్మాటికీ మీరే. ఈ కానుక అమూల్యం. ఈ జ్ఞాపకం అపురూపం. అదెప్పటికీ నా గుండెల్లో పదిలం అని పేర్కొన్నారు. 'ఇంద్ర' టీమ్‌ను కలవడంపై చిరు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ఇంద్ర' క్రియేట్ చేసిన సునామీ గుర్తుచేస్తూ 22 సంవత్సరాల తర్వాత మరోసారి థియేటర్లలో రిలీజైన సందర్భంగా చిరు సత్కారం. సినిమా మేకింగ్ విశేషాలను నెమరు వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంద్ర' సినిమా నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది. కాలం మారిపోతుంది. తరాలు మారిపోతాయి. ఒక్కరు మాత్రమే కాలానికి ఎదురీది.. తరాలను దాటి.. శాశ్వతంగా నిలిచి పోరాటం చేస్తారు. అలాంటి వ్యక్తే మెగాస్టార్ చిరంజీవి. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నిర్మించడం నా అదృష్టం. థాంక్యూ చిరు. త్వరలో మీతో ఐదో చిత్రం కూడా నిర్మిస్తా అని మాటిస్తున్నా అని ఇటీవల 'ఇంద్ర' రీ రిలీజ్‌ను ఉద్దేశించి అశ్వనీదత్ పేర్కొన్నారు. చిరంజీవి – అశ్వనీదత్ కాంబినేషన్‌లో ఇప్పటివరకూ నాలుగు చిత్రాలు తెరకెక్కాయి. ఈ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఎన్నో రికార్డులను బ్రేక్ చేసింది. ఎవర్‌గ్రీన్ క్లాసిక్ మూవీగా గుర్తింపు సొంతం చేసుకుంది. చిరు హీరోగా నటించిన 'చూడాలని వుంది', 'ఇంద్ర', 'జై చిరంజీవ'లను అశ్వనీదత్ నిర్మించారు.

# చిత్రపరిశ్రమలో క్యాస్ట్ కౌచింగ్

### జస్టిస్ హేమ కమిటీ రిపోర్టుతో ప్రకంపలు
### నివేదికతో ఖంగుతిన్న నేచురల్ స్టార్ నాని

మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! అందులో వెల్లడైన విషయాలతో యావత్తు చిత్ర పరిశ్రమ అవాక్కైంది. తాజా దీనిని ఉద్దేశించి నేచురల్ స్టార్ నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నివేదికలో విషయాలు తెలుసుకుని ఎంతో బాధపడినట్లు వెల్లడించారు. 'హేమ కమిటీ ఇచ్చిన నివేదికలో విషయాలు తెలుసుకుని షాక్ అయ్యాను. నా హృదయం ముక్కలైంది. నా సెట్స్‌లో లేదా చుట్టుపక్కల ఇలాంటి సంఘటనలు జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. మెయిన్ స్ట్రీమ్ మూవీస్‌కు సంబంధించి ఇలాంటివి జరగవని నేను అనుకుంటున్నా. భారీ చిత్రాలను తెరకెక్కించడం కోసం ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. నా చుట్టూ ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండి ఉండొచ్చు. అందుకే నా లొకేషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు ఎప్పుడూ నా దృష్టికి రాలేదు. కాబట్టి, ఈ నివేదిక గురించి చదివినప్పుడు.. 'ఇలా ఎక్కడ జరుగుతుంది' అని షాకయ్యా. సినీ రంగంలో రాణించాలని, తమ కలలు నెరవేర్చుకోవాలని ఆసక్తితో చాలామంది మహిళలు ఇప్పటి రోజుల్లో పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. గతంతో పోలిస్తే ఇండస్ట్రీపై ఆసక్తి చూపించే మహిళల సంఖ్య ఇప్పుడు మరింత పెరిగింది. వారు రాణించడానికి ఇక్కడ అనువైన పరిస్థితులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన నివేదికలో షాకింగ్ విషయాలు బయటకొచ్చాయి. ఈ నివేదిక భారతీయ చిత్ర పరిశ్రమలు అన్నింటిలోనూ చర్చకు దారితీసింది. దీంతో పలు చిత్రపరిశ్రమలకు చెందిన నటీనటులు తమ అభిప్రాయాలను ధైర్యంగా తెలియజేస్తున్నారు. కోలీవుడ్‌లోనూ కాస్టింగ్ కౌచ్ ఉందని యువ నటి సనమ్‌శెట్టి పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నివేదికల మీద నివేదికలు విడుదల చేసినంత మాత్రాన ఉపయోగం లేదని బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా అన్నారు. ఇదే విషయంపై మలయాళ నటుడు టొవినో థామస్కూడా మాట్లాడారు. 'కమిటీతో నేను మాట్లాడాను. మలయాళ చిత్ర పరిశ్రమలో మాత్రమే ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఒకవేళ ఇదే విధమైన కమిటీని ప్రపంచవ్యాప్తంగా ఏ పరిశ్రమలో ఏర్పాటుచేసినా.. ఈ సమస్య ప్రతిచోటా ఉందనే విషయం అందరకూ తెలుస్తుంది. ఇప్పుడు అందరూ మా చిత్ర పరిశ్రమలో ఇలా జరుగుతుందని మాట్లాడుతుంటే నేను ఈ పరిశ్రమలో వ్యక్తినే కాబట్టి నాకెంతో బాధగా ఉంది. ఇలాంటి వాటికి పాల్పడిన వారికి తప్పక శిక్ష పడాలని టొవినో అన్నారు.







# మరో వెబ్ సిరీస్‌లో రీతూ వర్మ

తెలుగుతో పాటు తమిళంలోనూ హీరోయిన్‌గా చక్కని గుర్తింపును అందుకుంది రీతూ వర్మ. ప్రస్తుతం ఆమె లీడ్ రోల్‌లో ఓ వెబ్ సిరీస్ తెరకెక్కుతోంది. 'శ్రీకారం' లాంటి సందేశాత్మక చిత్రంతో ఆకట్టుకున్న కిషోర్ బి.. ఈ సిరీస్‌ను డైరెక్ట్ చేస్తున్నాడు. సుధాకర్ చాగంటి నిర్మిస్తున్నారు. మిస్టిక్ ఎలిమెంట్స్‌తో సాగే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని తెలుస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే డెబ్బై శాతం వరకూ చిత్రీకరణ పూర్తయినట్టు సమాచారం. ఈ నెలాఖరులో కొత్త షెడ్యూల్ మొదలవబోతున్నట్టు తెలుస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఇది స్ట్రీమింగ్‌కు రానుంది. 'మోడ్రన్ లవ్ హైదరాబాద్' అనే ఆంథాలజీ సిరీస్‌తో ఓటీటీ ఎంట్రీ ఇచ్చిన రీతూ వర్మకు ఇదో రెండో వెబ్ సిరీస్. యువ హీరోలు శివ కందుకూరి, 'బుట్టబొమ్మ' ఫేమ్ సూర్యలతో పాటు సుబ్బరాజు, అభినయశ్రీ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. వెంకట్ సి దిలీప్ సినిమాటోగ్రాఫర్. 'రాజావారు రాణిగారు' ఫేమ్ జే క్రిష్ సంగీతం అందిస్తున్నాడు.

# కాకినాడలో మట్కా కీలక షెడ్యూల్



వరుణ్ తేజ్ తాజాగా 'మట్కా' సినిమాతో పాన్ ఇండియాలో అడుగు పెడుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ మూవీని నిర్మిస్తున్నారు. వరుణ్ తేజ్‌ని డిఫరెంట్ లుక్స్‌లో ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా కాకినాడలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ ముఖ్యమైన షెడ్యూల్‌లో టాకీ పార్ట్, ప్రముఖ తారాగణంతో యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరించనుంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో వరుణ్ తేజ్ చేతిలో తుపాకీతో కాకినాడ ఓడరేవులో క్రూయిజ్ షిప్ ముందు నిలబడి కనిపించారు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో వరుణ్ తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, సలోని, అజరు ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజరు, పి రవి శంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: కిరణ్ కుమార్ మన్నె, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com